పంద్రాగస్టు స్ఫూర్తితో మేడ్చల్ జిల్లాను...

ప్రగతి పథంలో నడుపుదాం

స్వాతంత్ర్య వేడుకల్లో ముఖ్య అతిథి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి

- కలెక్టరేట్ అవరణలో జాతీయ జెండా ఆవిష్కరణ
- హాజరైన కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్లు, సమరయోధులు

సాక్షి, సిటీబ్యూరో: పంద్రాగస్టు స్ఫూర్తితో మేడ్చల్ జిల్లాను అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో ప్రగతి పథాన పయనించేలా ముందుకు తీసుకెళ్దామని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం సమన్వయంతో అభివృద్ధి ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లినప్పుడే ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయ అవరణంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా పట్నం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ... 'అభయ హస్తం' పథకంలో 'మహాలక్ష్మి' పథకం కింద రూ. 500 రాయితీపై జిల్లాలో 74,457 మందికి వంట గ్యాస్ సరఫరా పథకం అమలవుతోందన్నారు. ఇప్పటి వరకు 1,2,393 సిలిండర్లను పంపిణీ చేసినట్లు మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి


జాతీయ పతాకావిష్కరణ అనంతరం జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్సీ పట్నం తదితరులు

- ఉచిత బస్సు సౌకర్యంలో జిల్లాలో నిత్యం 5 లక్షల మంది చొప్పున ఇప్పటి వరకు 11.75 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించారన్నారు. తద్వారా రూ. 270 కోట్ల మేర లబ్ధిపొందినట్లు తెలిపారు.
- గృహజ్యోతి పథకం కింద జిల్లాలో 2,33,515 మంది లబ్ధిదారులకు ప్రతి నెల 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా అవుతోందన్నారు. ఇందులో రూ. 50.12 కోట్ల ఆర్థిక ప్రయోజనాన్ని పొందారన్నారు.
- జిల్లాలోని గురుకుల పాఠశాలలలో నూతనంగా 136 మంది ఉపాధ్యాయులను నియమించామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతుల మెరుగుదలలో భాగంగా విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లకు సంబంధించిన పనులను రూ. 12 కోట్లతో చేపట్టినట్లు తెలిపారు. పంట రుణ మాఫీ పథకం కింద రైతు కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున జిల్లాలో రెండు విడతలలో రూ. 17.81 కోట్ల పంట రుణాలను మాఫీ చేశామన్నారు. తద్వారా 3094 మంది రైతులకు లబ్ధి చేకూరిందన్నారు.
- 'రైతుబీమా పథకం' ద్వారా ఇప్పటి వరకు జిల్లాలో చనిపోయిన 545 రైతుల కుటుంబాలకు రూ. 27.25 కోట్లు నేరుగా వారి నామినీల బ్యాంకు ఖాతాలలో జమ చేశారన్నారు.
- యువత నైపుణ్యాల అభివృద్ధి భాగంగా జిల్లాలో టాటా కంపెనీ వారి సౌజన్యంతో అల్వాల్, మేడ్చల్, శామీర్‌పేట్‌లలో ఐటీలను ఎంపిక చేసి అందుకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టామన్నారు.
- జిల్లాలో వన మహోత్సవంలో భాగంగా పచ్చదనాన్ని 24 శాతం నుంచి 33 శాతానికి పెంచటం లక్ష్యంగా మేడిపల్లి, దూలపల్లి, కండ్లకోయ, నారపల్లిలో అటవీ బ్లాకులు, నాగారంలో పట్టణ ఉద్యానవనం అభివృద్ధి చేశామన్నారు.
- కలెక్టర్ గౌతమ్, జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి (రెవెన్యూ), రాధికాగుప్తా(లోకల్ బాడీస్), డీఆర్‌ఓ హరిప్రియ, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, స్వాతంత్ర్య సమరయోధులు, వివిధ శాఖల జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అనారోగ్య కారణాలతో ఇంటి వద్దే...

జిల్లాలోని ముగ్గురు స్వాతంత్ర సమరయోధులు అనారోగ్య కారణాలతో వేడుకల్లో పాల్గొనలేకపోయారు. హాజరు కాలేకపోయిన రాజేందర్ రెడ్డి, కాశీవిశ్వనాథ్, జానాభాయ్‌లకు వారి ఇంటి వద్దే రెవెన్యూ అధికారులు సన్మానించారు.


హాజరైన ప్రముఖులు

ఉత్తమ సేవలకు అవార్డులు


అవార్డు అందుకుంటున్న మేరీ రేఖ


చందన్


దిలీప్‌కుమార్


రఘునాథస్వామి


భాస్కర్


నాగాంజలి


పూర్ణిమ


రహమాన్


రాజేశ్వర్‌రెడ్డి


మూర్తి


సాంబశివరావు


సంతోష్


యాదయ్య


హరిప్రియ

సాక్షి, సిటీబ్యూరో: ప్రభుత్వ శాఖల్లో విధుల నిర్వహణలో భాగంగా ఉత్తమ సేవలు అందించిన ప్రతిభావంతులైన జిల్లా అధికారులు, ఉద్యోగులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం మాజీ మంత్రి, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ రాధికగుప్తా ప్రశంసా పత్రాలు(అవార్డులు) అందజేశారు. జిల్లాలో మొత్తం 56 మందికి అవార్డులు అందజేశారు. ఇందులో స్థానిక సంస్థల నుంచి ముగ్గురు, జైళ్ల శాఖలో 4, అగ్నిమాపక శాఖలో 6, ఐసీడీఎస్‌లో 4, పోలీసు శాఖలో 16, వైద్య శాఖలో 21, డ్రగ్స్ నియంత్రణ శాఖలో ఒకరు, లీగల్ మెట్రోలజీలో ఒకరు ఉన్నారు. అవార్డులు అందుకున్న జిల్లా అధికారుల్లో డీఆర్‌ఓ హరిప్రియ, డీఎంహెచ్‌ఓ డాక్టర్ రఘునాథ్‌స్వామి, కార్మికశాఖ జిల్లా అధికారి యాదయ్య, జిల్లా మత్స్యశాఖ అధికారి పూర్ణిమ, ఎన్నికల విభాగం అధికారి రాజేశ్వర్‌రెడ్డి, జెడ్పీ సీఈఓ దిలీప్‌కుమార్, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి మేరీ రేఖ, ఐఅండ్‌పీఆర్ జిల్లా అధికారి నాగాంజలి, డీఆర్‌డీఏ సాంబశివరావు, కలెక్టర్ సీసీలు భాస్కర్, చందర్, డీపీఆర్‌ఓ ఉద్యోగులు రెహ్మాన్, సంతోష్, ఆర్‌అండ్‌బీ అధికారి మూర్తి తదితరులు ఉన్నారు.

మా తుఝే సలాం..

ఘనంగా స్వాతంత్ర్య సంబురాలు
ఊరువాడా రెపరెపలాడిన త్రివర్ణ పతాకాలు

స్వాతంత్ర్య దినోత్సవాన్ని మేడ్చల్ నియోజకవర్గం పరిధిలో గురువారం ఘనంగా నిర్వహించారు. వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలతో ఎక్కడా చూసినా జాతీయ పండగ జోరుగా సాగింది. మేడ్చల్ మున్సిపల్ కార్యాలయం, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. పార్టీ కార్యాలయాల్లో పరిశ్రమలు, విద్యాసంస్థలు, వాణిజ్య వ్యాపార కేంద్రాలలో త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. కార్యక్రమాలలో అధికారులు, మున్సిపల్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. - మేడ్చల్


దమ్మాయిగూడలో మున్సిపల్ చైర్ పర్సన్ ప్రణీతాగౌడ్...


అంగన్‌వాడీ స్కూల్ వద్ద చిన్నారులు


పూడూర్‌లోని ఎంపీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీ ఈటల రాజేందర్


కిష్టాపూర్ గురుకుల పాఠశాలలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు


మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో...


నాగారం గోపీకృష్ణకాలనీలో కాంగ్రెస్ నేత హరివర్ధన్‌రెడ్డి


నాగారం మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్మన్ చంద్రారెడ్డి


దమ్మాయిగూడలో బీజేపీ నేత కొంపల్లి మోహన్‌రెడ్డి...



కిష్టాపూర్‌లోని విభ ఇంటర్నేషనల్ స్కూల్‌లో...


ఎల్లంపేటలో మరకత శివలింగం ఇలా...


జవహర్‌నగర్‌లో మేయర్ శాంతి, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్


మూడుచింతలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద...


ఘట్‌కేసర్‌లో మున్సిపల్ చైర్ పర్సన్ పావనీజంగయ్య...


ఎన్‌ఎఫ్‌సీనగర్‌లో ఇన్‌స్పెక్టర్ సైదులు, కౌన్సిలర్ సంగీత


ఘట్‌కేసర్‌లో బీజేపీ నేతలు...


పోచారం సంస్కృతి టౌన్‌షిప్‌లో కౌన్సిలర్ హరిప్రసాదరావు


సంస్కృతి టౌన్‌షిప్‌లో అసోసియేషన్ ప్రతినిధులు


పోచారం మున్సిపల్ ఆవరణలో చైర్మన్ కొండల్‌రెడ్డి...


మునీరాబాద్ ఎస్‌కేఎం పాఠశాలలో...


గుండ్లపోచంపల్లిలో బీజేపీ నాయకులు


పూడూర్ యాదవ సంఘం వద్ద...



గుండ్లపోచంపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు


జగ్గంగూడలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో...

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు

సాక్షి, సిటీబ్యూరో: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గేయాలకు సంబంధించిన నృత్యాలు సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఔరా అనిపించేలా చిన్నారులు నృత్యాలు చేయగా, వీరిని ముఖ్య అతిథి, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్లు, డీఈఓ తదితరులు అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. సంఘటనం ఒక యజ్ఞం అనే పాటకు మేడ్చల్ జిల్లా పరిషత్ హైస్కూల్ బాలికలు చేసిన నృత్య ప్రదర్శన అలరించింది. ఇతిహాస్ కే మే అయినా హో అనే పాటకు ఎంజేపీ ఉప్పల్ విద్యార్థులు, వందనాలు వందనాలు వీరుల పాటకు మౌలాలి గవర్నమెంట్ హైస్కూల్ విద్యార్థులు, దేశ రంగీలా పాటలకు తూముకుంట జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు, జయహో జయహో పాటకు గుండ్ల పోచంపల్లి ప్రభుత్వ విద్యార్థులు నృత్యాలు చేశారు.

'స్టాల్స్' ప్రారంభం

సాక్షి, సిటీబ్యూరో: పంద్రాగస్టు సందర్భంగా గురువారం కలెక్టరేట్ ప్రాంగణంలో వివిధ స్టాల్స్‌ను ప్రదర్శన నిమిత్తం ఏర్పాటు చేశారు. ప్రాథమిక విద్య ప్రాముఖ్యతపై జిల్లా విద్యా శాఖ స్టాల్ ఏర్పాటు చేసింది. వ్యవసాయంలో పంటల సాగు, రాయితీలపై వ్యవసాయ శాఖ, అలాగే డీఆర్‌డీఏ, ఆర్‌టీసీ, విద్యుత్ సంస్థ, పౌర సరఫరాల శాఖలు ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. వీటిని ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రారంభించారు.

పీర్జాదిగూడ వెళ్లొచ్చేలోగా ఘట్‌కేసర్‌లో చోరీ

ఘట్‌కేసర్: కిరాయి ఇంటికి వెళ్లి తిరిగి సొంతింటికి తిరిగి వచ్చేలోపు చోరీ జరిగిన సంఘటన ఘట్‌కేసర్ పీఎస్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సైదులు సమాచారం మేరకు... పట్టణంలోని బాలాజీనగర్ సన్‌షైన్ అనెక్స్‌లో నివాసముండే రాజ్‌కుమార్(48), భార్య దీపాన్వితాకర్‌తో కలిసి బుధవారం మధ్యాహ్నం ఇంటికి తాళం వేసి పీర్జాదిగూడలోని కిరాయి ఇంటికి వెళ్లాడు. తిరిగి గురువారం ఉదయం ఇంటికి వచ్చి ప్రధాన గేటులోపలికి వెళ్లేసరికి ప్రధాన ద్వారం గ్రిల్ తాళంతో పాటు సెంట్రల్ తాళం కూడ పగిలిపోయి ఉంది. వెంటనే పడక గదిలోకి వెళ్లి చూడగా అల్మారా డోర్ పగిలి ఉంది. లాకర్ లోపల ఉన్న రెండు బంగారు గొలుసులు, స్టోన్ గోల్డ్ గొలుసు, జత చెవి ఉంగరాలు, బంగారు కంకణం, ఉంగరం, నాలుగు బంగారు గాజులు, బ్రేస్‌లెట్, బంగారు పెద్ద గొలుసు సెట్, జత ఇయర్ రింగ్స్ సెట్, 10 సెట్ల చిన్న చెవి రింగులు, పెద్ద వెండి పలక, వెండి నాణెం, స్మార్ట్ వాచ్ కనిపించలేదు. గుర్తు తెలియని దుండగులు ప్రధాన తాళం విరగ్గొట్టి ఇంటిలోకి చొరబడ్డారని, అల్మారా తాళం విరగ్గొట్టి 8 తులాల బంగారు అభరణాలు, ఇతర వెండి వస్తువులు ఎత్తుకెళ్లినట్లు పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. సంఘటన స్థలాన్ని ఏసీపీ చక్రపాణి సందర్శించారు. సీసీ కెమెరా ఫుటేజీల ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు.